# ప్రజావాణి దరఖాస్తులు సత్వరమే పరిష్కరించండి: కలెక్టర్

4 లో



కెరటం న్యూస్
( సామాన్యుడి ఆయుధం )
మంగళవారం 23, జూలై 2024 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

## 'పెద్దవాగు' నిర్వాసితులకు మంత్రి శీనన్న

# అభయహస్తం





- ఇళ్లు కోల్పోయిన వారికి ఇందిరమ్మ గృహాలు కట్టిస్తాం
- ఇసుక మేట వేసిన 400 ఎకరాల రైతులకు పరిహారమిస్తాం
- నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులకు నోటీసులిచ్చాం
- ప్రాజెక్ట్ మరమ్మతులకు తక్షణ సాయం రూ.8కోట్ల కేటాయింపు
- రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- పెద్దవాగు ప్రాజెక్ట్ గండి పరిశీలన
- 51 మంది ముంపు నిర్వాసితుల ఇళ్లకు వెళ్లి పీఎస్ఆర్ ట్రస్టు ద్వారా ఆర్థిక సాయం

**అశ్వారావుపేట,కెరటం న్యూస్ ప్రతినిధి**

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఈ నెల 18వ తేదీన వరద ఉప్పొంగి గుమ్మడపల్లి గ్రామం వద్ద పెద్దవాగు ప్రాజెక్టు గండి పడి కట్ట తెగిన ప్రాంతాన్ని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోమవారం పరిశీలించారు. కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ఎస్పీ రోహిత్ రాజ్, స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణతో కలిసి ధ్వంసమైన ప్రాజెక్ట్ ప్రదేశంలో కలియతిరిగి చూసి ప్రాజెక్ట్ కు ఇంతటి గండి పడటం మిగతా 2లో..

## కొత్త న్యాయ చట్టాల్లో

# సవరణ చేయాలి

- బిఆర్ఎస్ డిప్యూటీ లీడర్ వద్దిరాజుకు ఖమ్మం బార్ సభ్యుల వినతి



**న్యూఢిల్లీ బ్యూరో, కెరటం న్యూస్**

కొత్త న్యాయ చట్టాల సవరణతో పాటు, సెంట్రల్ నోటరీ పబ్లిక్ అపాయింట్మెంట్, అడ్వకేట్స్ ప్రొటెక్షన్ బిల్లు తదితర అంశాలపై రాజ్యసభలో మిగతా 2లో..

# దాశరథి కృష్ణమాచార్యులు ధన్యజీవి

- తెలంగాణ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా దాశరథి

2 లో



# తెలంగాణలో విమానాశ్రయాల నిర్మాణాలు చేపట్టండి

- లోక్ సభ బడ్జెట్ సమావేశాల్లో కోరిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి

4 లో




# ప్రభుత్వ ఆస్పత్రిలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన సేవలు అందించి, ప్రజల్లో నమ్మకం పెంచాలని ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం కలెక్టర్, జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ చేశారు. క్యాజువాలిటి, ఫార్మసీ, వార్డులు పరిశీలించారు. రోగుల సహాయకులతో ఆసుపత్రిలో అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధుల దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలని ఆయన మిగతా 2లో..





## కొత్త న్యాయ చట్టాల్లో సవరణ చేయాలి

(మొదటిపేజీ తరువాయి..)

బీఆర్ఎస్ తరపున మాట్లాడాలని కోరుతూ ఖమ్మం బార్ అసోసియేషన్ ప్రతినిధులు ఢిల్లీలో ఆ పార్టీ పార్లమెంటరీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర ను కోరారు. ఈ మేరకు తాళ్లూరి దిలీప్ చౌదరి ఆధ్వర్యంలో ఖమ్మం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నేరెళ్ల శ్రీనివాస్, సంక్రాంతి రాజశేఖర్ తదితరులు సోమవారం ఢిల్లీలో పలువురు ఎంపీలను కలిసి వినతిపత్రాలు అందజేశారు. బార్ అసోసియేషన్ ప్రతినిధులు చేసిన విజ్ఞప్తి పై కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్ కు బీఆర్ఎస్ పార్టీ పక్షాన లేఖ రాయదంతో పాటు.. సభలో ప్రస్తావన కూడా తెస్తానని హామీ ఇచ్చారు. సెంట్రల్ నోటరీస్ లను కాల్ ఫర్ చేయాలని న్యాయవాదులు ఎంతో కాలంగా పోరాడుతున్న విషయాన్ని ఎంపీ రవిచంద్ర ప్రస్తావించారు. కొత్త న్యాయ చట్టాలపై కూడా సమీక్ష జరపాలని విజ్ఞప్తులు వస్తున్న విషయాన్ని, అడ్వకేట్ ప్రొడక్షన్ బిల్ మీద కూడా మాట్లాడతామని రవిచంద్ర హామీ ఇచ్చారు.

## ప్రభుత్వ ఆస్పత్రిలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

(మొదటిపేజీ తరువాయి..)

తెలిపారు. రోజుకు సరాసరి పేషంట్ల వివరాలు, ఏ బాధలతో ఎక్కువగా వస్తున్నది అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో మందుల అందుబాటును అడిగి, ఫార్మసీ వద్ద గుంపులు లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. మందుల స్టాక్ వివరాలు పరిశీలించారు. ఎన్ని రకాల వ్యాక్సిన్లు ఉన్నవి అడిగి తెలుసుకున్నారు. డయాలసిస్ యూనిట్ సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. రోజుకు ఎన్ని ప్రసవాలు చేస్తున్నది, ఇడిడి రిజిష్టర్ నిర్వహణ గురించి అడిగి తెలుసుకున్నారు. సాధారణ ప్రసవాల గురించి అవగాహన కల్పించాలని, గర్భిణులకు ముందస్తుగా సాధారణ ప్రసవాలకు చేపట్టాల్సిన చర్యలపై అవగాహన చేయాలని ఆయన అన్నారు. వైద్యాధికారులు రోగులు, రోగుల సహాయకులతో ఆసుపత్రి సేవల గురించి వివరించి, వారికి నమ్మకం కల్గించాలన్నారు. ఆసుపత్రిలో సమస్యలు, కావాల్సిన సౌకర్యాల గురించి నివేదిక సమర్పించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి పేదవారు ఎక్కువగా వస్తారని, వైద్యులు అందుబాటులో ఉంటూ, వారికి మెరుగైన సేవలు అందించి, వారిని ఆదుకోవాలని కలెక్టర్ అన్నారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.ఎల్. కిరణ్ కుమార్, డిప్యూటీ సూపరింటెండెంట్ డా. బి.కిరణ్ కుమార్, ఆర్ఎంఓ లు డా.బి.రాంబాబు, డా.రాథోడ్ వినాయక్, డా.అమర్ సింగ్, సిబ్బంది ఉన్నారు.

## ప్రభుత్వ పాఠశాలకు ఐరన్ బీరువా విద్యార్థులకు బ్యాగ్స్ పంపిణీ



**మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి:** మధిర మండలం సిరిపురం గ్రామానికి చెందిన సాదినేని కృష్ణమూర్తి దేవకీల కుమారుడు కోడలు రాహుల్ వినీస లు సిరిపురం ప్రభుత్వ పాఠశాలకు ఐరన్ బీరువా, విద్యార్థులకు బ్యాగ్స్ టేబుల్, ఐరన్ రాక్ లు అందజేశారు.ఈ కార్యక్రమం లో మండల విద్యాశాఖాధికారి వై. ప్రభాకర్ రావు, కాంప్లెక్స్ సెక్రటరీ మురళీ మోహన్, ప్రధానోపాధ్యాయులు బాబ్జీ, విష్ణువర్ధన్ రెడ్డి ఉపాధ్యాయులు శోభారాని పాల్గొన్నారు.

## 'పెద్దవాగు' నిర్వాసితులకు మంత్రి శీనన్న

# అభయహస్తం





(మొదటిపేజీ తరువాయి..)

చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక అధికారుల ద్వారా పూర్తి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం కోయరంగాపురం, గుమ్మడవల్లి, కొత్తూరు గ్రామాల్లో 51 మంది వరద ముంపు నిర్వాసితుల ఇళ్లకు మంత్రి పొంగులేటి స్వయంగా వెళ్లి పీఎస్ఆర్ ట్రస్టు ద్వారా ఆర్థిక సాయం అందజేశారు. కొత్తూరు గ్రామంలో విద్యుత్ ప్రమాదంలో మరణించిన శివ కుటుంబాన్ని పరామర్శించి, ఆర్థిక సాయం అందజేశారు. ఆయా ప్రాంతాల్లో నిర్వాసితులను ఓదారుస్తూ.. రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. కోయరంగాపురం గ్రామంలో విలేకరుల సమావేశంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడారు. ఆ వివరాలు ఇలా.. ఎకరానికి రూ. 10వేలు.. నష్టం జరిగిన ప్రతి ఒక్కరినీ ప్రభుత్వం పూర్తిస్థాయిలో ఆదుకుంటుందని రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. 400 ఎకరాలు ఇసుక మేటతో పూడుకుపోయినట్లు తమ దృష్టికి వచ్చిందని, ఎకరాకు రూ. 10 వేల చొప్పున తొలగింపు కోసం ఇస్తామని ప్రకటించారు. పత్తి, వరి పంటలు నష్టపోయిన రైతులకు విత్తనాలు ఉచితంగా ఇస్తామని తెలిపారు. వరదలో కొట్టుకుపోయిన ఒక్కో గొర్రె యజమానికి రూ. 3వేలు, ఆవులు, గేదెలకు సంబంధించి యజమానికి రూ. 20,000వేలను ప్రభుత్వం ఇవ్వనుందని తెలిపారు. వరద వల్ల నీట మునిగి ఇళ్లను కోల్పోయిన వారందరికీ ఇందిరమ్మ గృహాలు మంజూరు చేస్తామని మంత్రి అభయమిచ్చారు. అధికారులకు నోటీసులిచ్చాం.. ప్రాజెక్టు మూడు గేట్లతో 40 వేల క్యూసెక్కుల వరద విడుదల అవుతుందని, 70 వేల క్యూసెక్కులు వచ్చినప్పుడు అధికారుల నిర్లక్ష్యంతోనే ప్రాజెక్ట్ గండి పడిందని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు. సరైన సమయానికి గేట్లు ఎత్తి ఉంటే ఇంతటి ముప్పు జరిగేది కాదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బాధ్యులైన అధికారులకు ఇప్పటికే షోకాజు నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. ఈ రోజు ఉదయం ముఖ్యమంత్రితో మాట్లాడి తక్షణ మరమ్మతుల కోసం రూ. 8 కోట్లు మంజూరు చేయించినట్లు తెలిపారు.

**భూ కబ్జాలపై సర్వే చేయాలని కలెక్టర్ కు ఆదేశం**

పెద్దవాగు ప్రాజెక్ట్ భూములను కొందరు కబ్జా చేశారని స్థానిక రైతులు ఆరోపించగా మంత్రి పొంగులేటి వెంటనే స్పందించారు. వర్షాలు తగ్గాక పూర్తిస్థాయిలో సర్వే చేయించాలని కలెక్టర్ను ఆదేశించారు.

**ఆంధ్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన పొంగులేటి..**

41 మంది రైతు కూలీలను రక్షించేందుకు వెంటనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో మాట్లాడమని, హెలికాప్టర్ సహాయంతో వారిని కాపాడారని మంత్రి పొంగులేటి తెలిపారు. ఈ సందర్భంగా ఏపీ సర్కారుకు తెలంగాణ ప్రభుత్వం తరపున కృతజ్ఞతలు తెలిపారు.

# దాశరథి కృష్ణమాచార్యులు ధన్యజీవి

- **తెలంగాణ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా దాశరథి**



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:** దాశరథి కృష్ణమాచార్యులు జయంతి సందర్భంగా బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు ఆయన్ని స్మరించుకుంటూ ఘనంగా నివాళులర్పించారు. నాడు దాశరథి రగిల్చిన చైతన్య స్ఫూర్తి తోనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కావాల్సిన సంకల్ప బలాన్ని ఇచ్చిందని నామ పేర్కొన్నారు. దాశరథి కృష్ణమాచార్యులు తెలంగాణ సాయుధ పోరాటంలో ప్రముఖ పాత్ర పోషించిన గొప్ప స్వాతంత్ర సమరయోధుడు, కవి మరియు రచయిత అని అన్నారు. ఆయన రచనలు తెలంగాణ సాంస్కృతిక, సాహితీ రంగాల్లో విశేషమైన ప్రభావాన్ని చూపించాయన్నారు. ఆధునిక తెలుగు సాహిత్యంలో ఆయనదో విశిష్టశైలి దాశరథి గారు తన సాహిత్యంతో తెలంగాణ ప్రజల్లో దేశభక్తి, సంఘీభావం, మరియు స్వాతంత్ర పట్ల అవగాహన పెంపొందించారని "నా తెలంగాణ కోటి రతనాల వీణ" అనే పంక్తి ఆయన రచనలోని ఒక ప్రముఖమైనది గా నామ పేర్కొన్నారు. ఇది తెలంగాణ ప్రాంతం యొక్క సౌందర్యాన్ని మరియు వైభవాన్ని వర్ణిస్తుంది. "మా నిజాం రాజు జన్మజన్మల బూజు" అనే మాటలు దాశరథి గారి రచనలోని నిజాం పాలనలో తెలంగాణ ప్రజలు ఎదుర్కొన్న నిర్బంధాన్ని మరియు బాధలను ప్రతిబింబిస్తుందన్నారు. దాశరథి గారి రచనలను పరిశీలిస్తే, ఆయన తెలంగాణ ప్రజల జీవన స్థితిగతులను, వారి సమస్యలను, మరియు ఆశయాలను ప్రతిబింబిస్తూ ఉంటారు. తెలంగాణ భాష, సంస్కృతి, మరియు సాంప్రదాయాలను సాహిత్యంలో అత్యంత రమ్యంగా, ప్రేరణాత్మకంగా వర్ణించడంలో ఆయనకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన కృషి, రాసిన పాటలు, కవితలు ఇప్పటికీ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచి ఉన్నాయి. ఆయన సాహిత్య కృషి తెలంగాణ ప్రాంతం యొక్క సాహితీ వైభవాన్ని సమర్థంగా ప్రతిబింబించడమే కాకుండా, తెలంగాణ సమాజంలో మార్పు తీసుకురావడంలో కీలక పాత్ర వహించిందని నామ తెలిపారు. లిదాశరథి బాల్యం, చదువు తాను ప్రాతినిధ్యం వహించిన ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఉండటం చాలా సంతోషంగా ఉందని నామ అన్నారు.

# సిపిఎం నాయకులపై పెట్టిన అక్రమ కేసు కొట్టివేత

- **ప్రజా పోరాటాలు చేస్తున్న వారిపై అక్రమ కేసులు పెట్టి పోరాటాలు ఆపలేరు... సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు**



**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి:** మధిర మండలం మడుపల్లి, జిలుగుమాడు, ఇల్లందుల పాడు గ్రామపంచాయతీలను మధిర మున్సి పాలిటీలో కలపొద్దని సిపిఎం నాయకుల పై పెట్టిన పోరాట ఉద్యమ అక్రమ కేసును మధిర కోర్టులో కొట్టు వేయడం జరిగింది. గత 8 సంవత్సరాల క్రితం మడుపల్లి గ్రామపంచాయతీని మున్సిపాలిటీలో విలినం చేయొద్దని చేసిన పోరాటానికి బదులుగా సిపిఎం నాయకులు పై మధిర టౌన్ పోలీస్ స్టేషన్లో 13 మందిపై పెట్టిన కేసు, ఫైనల్ జడ్జిమెంట్ ఇవ్వటం జరిగింది. ఈ జడ్జిమెం ట్లో జడ్జి ఈ కేసును తప్పుడు కేసుగా భావించి కొట్టివేయటం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ... ప్రజల కోసం, ప్రజా పోరాటాలు చేస్తున్న వారిపై అక్రమ కేసులు పెట్టి పోరాటాలు ఆపలేరని ప్రజల కోసం పోరాడుతున్న ఉద్య మకారులపై అక్రమ కేసులు పెట్టొద్దని ఆయన సందర్భంగా పోలీసు వారికి విజ్ఞప్తి చేశారు. కొత్తగా రూపొందించిన నూతన చట్టాలు ఉద్యమకారులను మరింత అణిచి వేసే విధంగా ఉన్నాయని చట్టాలు పేద ప్రజలకు ఉపయోగపడేవిగా ఉండాలన్నారు. అదేవిధంగా మధిర మున్సిపాలిటీలో మడుపల్లి, జీలుగుమాడు, ఇల్లందలపాడు గ్రామ పంచాయతీలను మునిసిపాలిటీలో కలిపి ఆ గ్రామ ప్రజలపై అధిక పన్నులు మోపుతున్నారని, రోజు పని చేస్తేనే పూట గడవని ఈ గ్రామ ప్రజలకు గ్రామీణ ఉపాధి పథకాన్ని దూరం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. మధిర మున్సిపాలిటీలో కలిపిన ఆ గ్రామ ప్రజల జీవన విధానంలో, వసతుల్లో మార్పు రాకపోగా అధిక బారాలతో తల్లడిల్లుతున్నారని విచారణ వ్యక్తం చేశారు. ఈ కేసులో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులూ మాచర్ల భారతి, జిల్లా కమిటీ సభ్యులు మేరుగు సత్యనారాయణ,జిల్లా కమిటీ సభ్యులు శీలం నరసింహారావు, పట్టణ,మండల కార్యదర్శులు మండవ ఫణింద్ర కుమారి, మందా సైదులు, మాజీ పట్టణ కార్యదర్శి పాపినేని. రామ నర్సయ్య,డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మద్దాల ప్రభాకర్, ఎస్.నాగేశ్వరరావు,వుట్ల శంకర్రావు,వఢ్రాణపు మధు, పూట్ల అజయ్, మడిపల్లి గ్రామ నాయకురాలు వెంకట్రావమ్మ తదితరులు పై ఈ కేసు నమోదు కావడం జరిగింది. గత ఎనిమిది సంవత్సరాలుగా ఈ 13 మంది కోర్టుకు తిరుగుతున్నారు. ఈ కేసును ప్రముఖ న్యాయవాదులు దిరిశాల జగన్మోహన్ రావు, మేడేపల్లి సతీష్ లు వాదించి ఈ కేసును గెలిపించారు. వారికి ఈ సందర్భంగా సిపిఎం నాయకులు ధన్యవాదాలు తెలియజేశారు.

## కిష్టాపురం గురుకుల పాఠశాలకు సొంత భవనాన్ని నిర్మించాలి



**మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి:** మధి ర నియోజకవర్గంలోని ముదిగొండ గురుకుల బాలుర పాఠశాలను కృష్ణాపురంలోని ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాల భవనంలో గత కొంతకాలం నుంచి కొనసాగిస్తున్న విద్యార్థులకు హాస్టల్లో బెడ్స్, డైనింగ్ హాల్లో బల్లాలను ఏర్పాటు, విద్యార్థులకు మెనూ ప్రకారం భోజన సదుపాయం కల్పించాలని, అదేవిధంగా ఉపాధ్యా యులను వెంటనే రిక్రూట్మెంట్ చేయాలని యంయస్ఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఊటుకూరి రత్నాకర్ మాదిగ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కూరపాటి ప్రభాకర్ మాదిగ, మధిర మండల అధ్యక్షులు పవన్ కళ్యాణ్ మాదిగ బొబ్బిళ్ళపాటి రత్న కుమార్ మాదిగ పల్లె కంటి సుధీర్ మాదిగ విద్యార్థులు పాల్గొన్నారు.

## గిరిజనుల స్మశాన వాటిక పరిరక్షించాలి

- **గిరిజన సంఘం జిల్లా సహాయ కార్యదర్శి భూక్య శ్రీనివాసరావు**

**ఖమ్మం శ్రీ టౌన్, కెరటం న్యూస్ ప్రతినిధి:** ఖమ్మం జలగం నగర్ లో డాడీ లంబాడీలు ఎస్టీ గిరిజనులకు కేటాయించిన స్మశాన వాటిక కబ్జాకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా సహాయ కార్యదర్శి భుక్యా శ్రీనివాస్ రావు తెలిపారు. స్థానిక 32 వ డివిజన్ జహీర్ పుర లో సంఘం సమావేశం డోన్ వన్ బిక్షం అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి తెలంగాణ గిరిజన సంఘం జిల్లా సహాయ కార్యదర్శి భూక్య శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా జలగం నగర్లో గిరిజనులకు ప్రత్యేక స్మశాన వాటిక కేటాయించారని ఆ స్మశాన వాటికను కొంతమంది ప్రైవేటు వ్యక్తులు కబ్జాకు కుట్ర చేస్తున్నారని ఆయన ఆరోపించారు ఖమ్మం నగర వ్యాప్తంగా 5000 వేలు మంది గిరిజన కుటుంబాలు నివసిస్తున్నారని వీరందరికీ ఒకటే స్మశాన ఉందని ఆ స్మశాన్ని వాటిక కబ్జాకు ప్రయత్నించటం చాలా దారుణమని తెలిపారు తక్షణమే స్మశాన వాటికకు కబ్జాకు గురికాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవా లని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో శ్రీ అధ్యక్షుడు డోంగ్రోత్ శంకర్ పాల్గొన్నారు అనంతరం 32 వ డివిజన్ గిరిజన సంఘం నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది 32 వ డివిజన్ అధ్యక్షుడిగా డోన్ వాన్ బిక్షం కార్యదర్శిగా రత్నావ త్ రవి నాయక్ తో పాటు 12 మందితో కమిటీ ఎన్నుకోవడం జరిగింది ,డోంగ్రోత్ నాగయ్య, రత్నావత్ అజయ్, డోన్ వన్ గణేష్, రత్నావత్ సాయి, దేవత్ గోవింద్, ఉమేష్, పృథ్వి, తదితరులు పాల్గొన్నారు.

## కుక్కల బెడదపై చర్యలు తీసుకోండి..

- **సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా**




**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:** ఖమ్మం నగరంలో కుక్కల బెడద నుంచి నగర ప్రజలను విముక్తి చేయాలని, వివిధ డివిజన్ ల్లో పేరుకుపోయిన పారిశుద్ధ్యం పై కమిషనర్ దృష్టి సారించాలి అని సీపీఎం పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. ఖమ్మం సుందరయ్య భవన్ లో జరిగిన సీపీఎం పార్టీ ఖమ్మం డివిజన్ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వర్షాలు ఫలితంగా నగరంలో దాదాపు ప్రతి రహదారిపై పెద్ద ఎత్తున గుంతలు ఏర్పడ్డాయి అని, వాటిలో నీరు చేరి వాహనాలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అని ఆందోళన వ్యక్తం చేశారు. యుద్ధప్రాతిపదికన వెంటనే నిధులు కేటాయించి గుంతలను పూడ్చాలని డిమాండ్ చేశారు. వివిధ డివిజన్ ల్లో కాల్వలు పూడిక కూడా తీయడం లేదు అని, వర్షాలు రావడంతో దోమలు పెరిగి డెంగీ వ్యాధులు వస్తున్నాయి అని తెలిపారు. వెంటనే పారిశుద్య నిర్వహణపై కమిషనర్ తగిన దృష్టి సారించాలి అని డిమాండ్ చేశారు. మరోవైపు నగరంలో కుక్కల బెడద తీవ్రంగా ఉంది అని రోడ్ పై వెళుతున్న పౌరులపై దాడికి ప్రయత్నం చేస్తున్నాయి అని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్యపై పరిష్కారం కోసం అధికారులు చర్యలు తీసుకోవాలి అని డిమాండ్ చేశారు. ఈ సమస్యలపై అధికారులకు వినతిపత్రాలు ఇస్తామని, సమస్యలు పరిష్కారం కాకపోతే ప్రజలను సమీకరించి కమిషనర్ కార్యాలయం ముందు ఆందోళనలు చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై విక్రమ్, జిల్లా కమిటీ సభ్యులు డి తిరుపతి రావు, ఎస్ నవీన్ రెడ్డి, నాయకులు బండారు యాకయ్య, మీరా సాహెబ్, భుక్యా శ్రీనివాసరావు, ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ ఆశయాలను కొనసాగించాలి



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:** ఖమ్మం పారిశ్రామిక వాడల్లో ఐ ఎస్ టి యు నగర కమిటీ ఆధ్వర్యంలో కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ సంస్మరణ సభలో రామయ్య పాల్గొని మాట్లాడు తూ కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ విద్యార్థి దశలోనే అనేక ఉద్యమాలు నిర్వహించాడని 50 ఏళ్ల విప్లవోద్యమంలో ప్రజల కోసం ఎవలేని త్యాగం చేశారని, ఆయన నమ్మిన సిద్ధాంతం సోషలిజం కోసం సమసమాజ స్థాపన కోసం పోరాడిన ఉద్యమాల సూరీడు కామ్రేడ్ చంద్రశేఖర్ అన్న అనేక నిర్బంధాలు పోలీస్ ఎన్కౌంటర్ లను ఎదుర్కొన్న దీశాలి అని అఖిలభారత స్థాయిలో నల్ల చట్టాలకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో క్రియాశీలక పాత్ర పోషించాడని అతని ఆశయాల వెలుగులో ప్రతి ఒక్కరు పార్టీ శ్రేణులు పయనించి బలమైన విప్లవోద్యమాన్ని నిర్మించాలని రామయ్య అన్నారు... ఉమ్మడి ఖమ్మం వరంగల్ జిల్లాలో కార్మికుల హక్కుల కోసం తన వంతు కృషి చేసేవాడని కార్మికుల అండగా ఉంటూ కార్మిక ఉద్యమాలని బలోపేతం చేసిన దాంట్లో కామ్రేడ్ చంద్రశేఖర్ ఎనలేని కృషి చేసి రు అని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్ టి యు ఖమ్మం నగర అధ్యక్ష కార్యదర్శులు ములకలపల్లి లక్ష్మీనారాయణ కె శ్రీనివాసు పార్టీవన్ టౌన్ నాయకుడు నాగయ్య ఐ ఎఫ్ టియు ఖమ్మం ఏరియా నాయకులు బొమ్మగంటి రమేష్ శ్రీను ఉప్పలయ్య సురేష్ చంద్రం తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో విమానాశ్రయాల నిర్మాణాలు చేపట్టండి

- **లోక్ సభ బడ్జెట్ సమావేశాల్లో కోరిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి**




**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:** రాష్ట్రంలో నిర్వహణలో హైదరాబాద్ లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం ఒక్కటే ఉందని, మూడు కొత్తగా గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టులు, మూడు బ్రౌన్ ఫీల్డ్ విమానాశ్రయాలు నిర్మించాల్సిన అవసరం ఉందని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి లోక్ సభలో కోరారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు సోమవారం ప్రారంభం కాగా.. ఎంపీ ఈ మేరకు మాట్లాడారు. భద్రాద్రి కొత్తగూడెం, జక్రాన్ పల్లి నిజామాబాద్ జిల్లా, మహబూబాబాద్ జిల్లాల్లో నిర్మించాల్సి ఉందని తెలిపారు. బ్రౌన్ ఫీల్డ్ కు సంబంధించి మామునూరు- వరంగల్ అర్బన్ జిల్లా, బాసత్ నగర్ పెద్దపల్లి జిల్లా, ఆదిలాబాద్ జిల్లాలో వినియోగంలోకి తేవాలని కోరారు. హైదరాబాద్ నుంచి ఎక్కువ దూరంలో ఉన్న జిల్లాల కోసం కొత్త ఎయిర్ పోర్టులు నిర్మించాల్సిన ఆవశ్యకత ఎంతో ఉందని గుర్తు చేశారు. ఎయిర్ పోర్టు అథారిటీ గతంలోనే భూ పటిష్టత, సాంకేతిక, ఇతర సర్వేలన్నీ పూర్తి చేసి.. ఆమోదం తెలిపిందని ఎంపీ రఘురాం రెడ్డి అన్నారు. పౌర విమానయాన శాఖ మంత్రివర్యులు స్పందించి వీలైనంత త్వరలో తెలంగాణలో ఎయిర్పోర్టుల నిర్మాణం చేపట్టాలన్నారు.

## ఏజెన్సీప్రాంతంలో హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించాలి




**కెరటం న్యూస్ ప్రతినిధి దుమ్ముగూడెం:** ఏజెన్సీ ఏరియా లో వరుస సీజన్లో వ్యాధుల ప్రబలకుండా హెల్త్ ఎమర్జెన్సీ ని ప్రకటించాలని, ముల్కపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అదనపు డాక్టర్ నియమించాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కారం పుల్లయ్య డిమాండ్ చేశారు. సోమవారం మండల పరిధిలోని సీతారామయ్య భవనంలో వంశీకృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పుల్లయ్య మాట్లాడుతూ.. గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు సీజనల్ వ్యాధులు ప్రభల్లే అవకాశం ఉందని అధికారులు స్పందించి వెంటనే హెల్తీ ఎమర్జెన్సీగా ప్రకటించి ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరారు. భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో డాక్టర్లు బదిలీని నిలుపుదల వేయాలని మండల పరిధిలోని 24 గంటల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అదనపు డాక్టర్ను నియమించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు చంద్రయ్య %ఒం% మండల నాయకులు చంటి నాగేశ్వరరావు మహేంద్ర సుబ్బారావు సత్తిబాబు రామమ్మ విజయ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులు సత్వరమే పరిష్కరించండి: కలెక్టర్







**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:** ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులకు ప్రాధాన్యత ఇచ్చి, త్వరి తగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి.మధు సూదన్ నాయక్ తో కలిసి ప్రజల అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యత నిచ్చి అర్జీదారుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అన్నారు. స్వీకరించిన ఆర్జీలను పరిష్కారం, తిరస్కరణకు గురైతే, కారణం అర్జీదారునికి తెలుపాలన్నారు. ప్రజల నుండి స్వీకరించిన ఆర్జీలను పరిష్కా రానికి ఆదేశిస్తూ సంబంధిత అధికారులకు కలెక్టర్ ఫార్వార్డ్ చేశారు. కూసుమంచి మండలం, జీళ్ళచేరువు గ్రామానికి చెందిన అంబాల నరసయ్య, గ్రామంలో ఇండ్ల స్థలాలకు తాను భూమి ఇచ్చినట్లు, తనకు 3 ప్లాట్లు కేటాయించి, పట్టా ఇవ్వవలసినదిగా కోరగా, కూసుమంచి తహసీల్దార్కు తగుచర్య కై కలెక్టర్ ఆదేశించారు. నేలకొండపల్లి మండ లం బోదులబండ గ్రామం నుండి పొట్టపింజర మాధవి, తన ఇంటి నెం.1-57, ఈ నెల 16న వర్షాలకు కూలిపోయినట్లు సహాయం చేయాల్సిందిగా కోరగా, జెడ్పి సిఇఓ ని తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు. ఏన్కూరు మండలం నాచారం నుండి కాట్రగడ్డ లలిత, తన రేషన్ కార్డ్ రిజెక్ట్ అయిందని, ఇట్టి విషయమై చర్యకై కోరగా, జిల్లా పౌరసరఫ రాల అధికారిని పరిశీలించి, తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు. చింతకాని మండలం రామకృష్ణాపురం నుండి శనిగవరపు శ్రీనివాస్, తాను ప్రజాపాలన క్రింద గృహజ్యోతికి దరఖాస్తు చేసినట్లు, తనకు ఉచిత విద్యుత్ వచ్చేలా చూడాలని కోరగా, చింతకాని ఎంపిడిఓ ని తగుచర్యకై ఆదేశించారు. కొనిజర్ల మండలం అమ్మపాలెం నుండి ఉసికల చిన్నిరాములు, తనకు దళితబంధు మంజూరు రెండో విడత మొత్తం ఇప్పించగల ందులకు కోరగా, ఎస్సి కార్పొరేషన్ ఇడి ని తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు. పి.చంద్ర కళ, జూనియర్ లెక్చరర్, తాను మధిర నుండి ఖమ్మం బదిలీ అయినట్లు, కేంద్రీయ విద్యాల యంలో తన పిల్లలకు సీట్లు ఇప్పించగలం దులకు కోరగా, కేంద్రీయ విద్యాలయం ప్రిన్సిపాల్ ని పరిశీలించి, తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు. సింగరేణి మండలం కారేపల్లి గ్రామం నుండి పి. మహేష్, తాను దివ్యా%శీ%గుడ నని, చేయూత పెన్షన్ మంజూరుకు కోరగా, డిఆర్డీవో ని తగుచర్యకై ఆదేశించారు. చింతకాని మండలం నాగులవంచ గ్రామం నుండి నెల్లూరి ఇంద్ర, తన భర్త శ్రీనివాసరావు నవంబర్, 2014 లో చనిపోయినట్లు, తనకు చేయూత పెన్షన్ మంజూరుకు కోరగా, డిఆర్డీవో ని తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు. ఖమ్మం అర్బన్ మండలం పుట్టకోట గ్రామం నుండి బొడా బాబు, సర్వే నెం. 39 లో 12 కుంటల భూమి, తన అనుమతి లేకుండా భూక్యా మాదా పేరుపై వచ్చిందని, అట్టి పాస్ బుక్ రద్దు చేసి తన పేరున ఇవ్వగలందులకు కోరగా, తహసీల్దార్ ని విచారణ కై కలెక్టర్ ఆదేశించారు. ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం గ్రామం నుండి టీచర్స్ కాలని వాసులు, సర్వే నెం. 165/అ, 166/ఆ నందు అనుమతి లేకుండా, సెట్ బ్యాక్ లేకుండా జి ప్లస్ 4 నిర్మాణం జరుగుతున్నట్లు, చర్యలకై కోరగా, జిల్లా పంచాయతీ అధికారిని తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు. పుట్టకోట గ్రామం, ఖమ్మం అర్బన్ మండలం నుండి చిన్నంశెట్టి రామారావు, తాను మరుగుజ్జు నని, ఏ పని చేయలేనని, ఉపాధికల్పన కు కోరగా, జిల్లా ఉపాధి కల్పన అధికారిణి ని తగుచర్యకై ఆదేశించారు. తల్లాడ మండలం మల్సూర్ తాండ గ్రామం నుండి భూక్యా రాజగోపాల్, తనకు మీ సేవ కేంద్ర మంజూరు కు కోరగా, ఇడిఎం ని పరిశీలించి, తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు. స్థానిక శ్రీనివాస నగర్ నుండి యు. దేవి, తనకు జీవో 58 ద్వారా ఇంటిస్థలం ఇచ్చియున్నారని, అట్టి స్థలంలో ఇందిరమ్మ ఇల్లు కట్టుకొనుటకు మంజూరు ఇవ్వగలందులకు కోరగా, జెడ్పి సిఇఓ ని పరిశీలించి, తగుచర్యకై ఆదేశించారు. తిరుమలాయపాలెం మండలం, పిండిప్రోలు గ్రామం నుండి కె. సుభద్ర, తమకు ప్రభుత్వం 1.14 ఎకరాల భూమి ఇచ్చినట్లు, అట్టి భూమి తమ స్వాధీనం లోనే ఉందని, పట్టా పాస్ బుక్ ఇప్పించగలందులకు కోరగా, తహసీల్దార్ ని తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు.

ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, డిఆర్డీవో సన్యాసయ్య, జెడ్పి సిఇఓ ఎస్. వినోద్, జిల్లా అధికారులు, వివిధ శాఖల సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సుమంత్‌ను అభినందించిన మాజీ ఎమ్మెల్యే సండ్ర

**కల్లూరు, కెరటం న్యూస్ ప్రతినిధి:** కల్లూరు పట్టణం , శాంతినగర్ కు చెందిన కొరకొప్పు సుమంత్ (తండ్రి వెంకటేశ్వర్లు), ఈ నెల 24 న (బుధవారం), పై చదువుల నిమిత్తమై (ఎం ఎస్ చేయడానికి) లిఅమెరికా లోని టెక్సాస్ రాష్ట్రం వేళ్ళుచున్న సందర్భంగా సత్తుపల్లి మాజీ శాసన సభ్యులు సండ్ర వెంకట వీరయ్య గారు శాంతినగర్ లోని వారి నివాస గృహానికి వెళ్ళి విద్యార్థి సుమంత్ ను శాలువాతో సత్కరించి అభినందనలు, శు భాకాంక్షలు తెలిపారు. తల్లిదండ్రులు వెంకటేశ్వర్లు, నిర్మల లను అభినందించారు.



కార్యక్రమంలో జడ్పీటిసి కట్టా అజయ్ కుమార్, సీనియర్ నాయకులు డా,, లక్కినేని రఘు, కాటంనేని వెంకటేశ్వరరావు, దైవజనులు ఎనోష్ కుమార్, జీవన్ కుమార్, బి అర్ ఎస్ యూత్ నాయకులు పెడకంటి రామకృష్ణ , షేక్ కమ్లి సయ్యద్ అలీ , కట్టా అర్లప్ప,. కిరణ్, పుసునూరి శ్రీనివాసరావు, బానోతు బాలు, కొత్తపల్లి వెంకటేశ్వర్లు, యంగల వెంకటేశ్వర్లు, పిచ్చిరెడ్డి, చారు గుండ్ల కిరణ్ కుమార్, దార్ల నరసింహారావు, బొక్క వెంకటేశ్వర్లు, ఖమ్మంపాటి రమేష్,సామేలు, నాగేశ్వరరావు, అజ్మీర జమలయ్య, పాలడుగు శంకర్రావు, పరిగడుపు రాము మరియు శాంతినగర్ కాలనీ ముఖ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణంపై కలెక్టర్‌కు వినతి

- **సానుకూలంగా స్పందించినకలెక్టర్**
- **మున్సిపల్ కమిషనర్‌కు రాత పూర్వక సూచనలు**

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్ :** బలవంతంగా భూమి కబ్జా చేయడమే కాకుండా అక్రమంగా నిర్మాణాలు కొనసాగిస్తున్న వైనంపై సోమవారం బాధితులతో కలిసి పలు కుల, ప్రజా సంఘాలు, పార్టీల నాయకుల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు వినతిపత్రాన్ని సమర్పించారు. గతంలోనే తాము వినతిపత్రాన్ని సమర్పించిన విషయా న్ని గుర్తు చేస్తూ , అక్రమ నిర్మాణంపై మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టకపో వడంపై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ , మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కు వెంటనే ఫోన్ చేసి, యధాతథ స్థితిని అమలు చేయమని పేర్కొన్నారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్‌వినతి పత్రంపై రాతపూర్వక సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కేవీ. కృష్ణారావు, అఖిలభారత యాదవ సంఘం నాయకులు చిత్తారు సింహాద్రి యాదవ్, కార్పొరేటర్ మలీదు జగన్ యాదవ్, మాజీ కార్పొరేటర్ చేతుల నాగేశ్వర రావు యాదవ్ , టిఆర్ఎస్ మాజీ జిల్లా అధ్యక్షుడు పసుపులేటి నాసరయ్య , హెచ్ఆర్పీ అధ్యక్షుడు మురళీధర్ , యూనిటీ ఆఫ్ మాల బాధ్యులు చింతల రవి, నీరుడు రాంబాబు , లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు రవిచంద్ర చౌహాన్ , రాష్ట్ర ఉపాధ్యక్షుడు బానోతు బద్రు నాయక్ ,



నాయకులు భూక్యా శ్రీనివాస్ నాయక్ , గుగులోతు రవీందర్ నాయక్ , బి ఆర్ ఎస్ నాయకులు పగడాల నరేందర్ , మందడపు శంకర్రావు , బి ఎస్ పి జిల్లా అధ్యక్ష , కార్యదర్శులు చెరుకుపల్లి నాగేశ్వరరావు ,మిరియాల నాగరాజు ,రజక సంఘం నాయకులు పగిడిపల్లి నాగేశ్వరరావు , వడ్డెర సంఘం నాయకులు దేవళ్ల నాగేశ్వరరావు , మహాత్మా జ్యోతిబా పూలే ఐడియాలజీ సొసైటీ నాయకులు స్వరూప రెడ్డి ,ధనలక్ష్మి యాదవ్ , కనకం లక్ష్మి , వీరనారి మణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు ఉపేంద్ర బాయి, నాయకులు జ్యోతి ,స్పందన విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు తాడోజు వెంకటాచారి తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల ఉద్యమ సారథి కామ్రేడ్ విరహత్ ఆలీకి ఘన సన్మానం



**కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి:** టి.యుడబ్ల్యూజే, (ఐజేయు) రాష్ట్ర అధ్యక్షు లు విరాహత్ అలీ సోమవారం మహబూబాద్ జిల్లా కేంద్రంకు విచ్చేసిన సందర్భంగా జిల్లా ఐజేయు తరుపున ఘనంగా ఆహ్వానం పలికి సన్మానించారు, ఈ కార్యక్రమంలో మహబూబాద్ జిల్లా అధ్యక్షులు చిత్తనూరి శ్రీనివాస్, జిల్లా సహాయ కార్యదర్శి రావూరి ప్రశాంత్, గార్ల మండల విలేకరులు తాళ్లూరి కొండలరావు, ఎడ్ల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు...

# గార్ల ప్రభుత్వ ఆసుపత్రి సమస్యలపై ఎమ్మెల్యేకు సిపిఎం,ఐద్వా వినతిపత్రం..



- **ధర్నా వద్ద నుండే కలెక్టర్‌తో మాట్లాడిన ఎమ్మెల్యే కోరం కనకయ్య**

**కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి:** గార్ల ప్రభుత్వ 30 పడకల ఆసుపత్రిలో పూర్తిస్థాయిలో వైద్యులు, సిబ్బందిని యుద్ధ ప్రతిపాదించిన ఏర్పాటు చేసి ప్రభుత్వ వైద్యాన్ని ప్రజలకు అందించే విధంగా చొరవ తీసుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ ఎమ్మెల్యే కోరం కనకయ్యను కోరారు. స్దానిక ప్రభుత్వ హాస్పిటల్ లో సమస్యలను పరిష్కరించాలని సోమవారం సిపిఎం,ఐద్వా ఆధ్వర్యంలో హాస్పిటల్ ఎదుట ధర్నా నిర్వహించారు. అభివృద్ధి పనుల శంకుస్దాపనలకు వచ్చిన ఎమ్మెల్యే కోరం కనకయ్య ధర్నా నిర్వహిస్తున్నారనే సమాచారం తెలుసుకుని అక్కడకు చేరుకుని జిల్లా కలెక్టర్ అద్వైత్య కుమార్ సింగ్ తో ఫోన్ లో మాట్లాడారు. స్దానిక సిహెచ్ సి హాస్పిటల్ లో ఒక్కరే వైద్యులు ఉన్నారని తక్షణమే వైద్యులను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ గతంలో ఇక్కడ పని చేసిన వైద్యులు ఇటీవల జరిగిన బదిలీల్లో పూర్తిగా వెళ్లిపోయారని, కేవలం ఒక్కరు మాత్రమే వైద్యులు, కొద్ది మంది మాత్రమే సిబ్బంది ఉండటం వలన ఇప్పటికే సీజనల్ వ్యాధులతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు ప్రభుత్వ వైద్యం అందక అనేక అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏజెన్సీ మండలం కావడంతో అత్యవసర పరిస్థితుల్లో రాత్రి సమయంలో వైద్యులు లేకపోవడంతో అనేకమంది ప్రాణాలు కోల్పోయిన ఘటనలు ఉన్నాయని, ఇప్పటికైనా చొరవ తీసుకొని జిల్లా కలెక్టర్,జిల్లా వైద్య అధికారులతో మాట్లాడి స్థానిక హాస్పిటల్‌లో వైద్యులు, సిబ్బందిని ఏర్పాటు చేయాలని కోరారు.వినతి పత్రం అందజేసిన వారిలో జిల్లా కమిటీ సభ్యురాలు కందునూరి కవితా, మండల నాయకులు గడ్డిపాటి రాజారావు, భాగం లోకేశ్వరావు, బి.ఉపేందర్ రెడ్డి, అంబటి వీరాస్వామి, టి.రమా, మౌనిక, కై.బాబు,జి.వీరభద్రం, మల్లయ్య, కె.మహేశ్వరావు, మౌలానా, వి.మోహన్, కె.సుజాత, పద్మ, కమల, సర్వర్, టి.నవీన్, కోటయ్య ఉన్నారు.

## కలెక్టర్‌ను కలిసిన బీఆర్ఎస్ నాయకుల బృందం





**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:** ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ని వారి కార్యాలయంలో ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి బిఆర్ఎస్ పార్టీ నేతలు మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు, మాజీ రాష్ట్ర చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం.

ఖమ్మం జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన వారికి మొదటిగా బిఆర్ఎస్ పార్టీ నేతలు శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం చింతకాని మండలం, పొద్దుటూరు గ్రామంలో ఆత్మహత్య చేసుకున్న రైతు బోజేడ్ల ప్రభాకర్ ఆత్మహత్యకు కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో పాము కాటుతో వైద్యం పొందేందుకు వెళ్లిన రైతు పట్ల నిర్లక్ష్యం వహించిన సంఘటనపై విచారణ జరిపించి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఇటీవలే కాలంలో తమ దృష్టికి వచ్చిన వివిధ సమస్యలను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ గారికి బిఆర్ఎస్ పార్టీ నేతలు వివరించారు.

## రైతుకు భరోసా ఇవ్వని రైతు భరోసా

- **ఇప్పటికైనా నిధులు విడుదల చేయాలి**
- **బిఆర్ఎస్ మండల అధ్యక్షులు అన్నే సత్యాలు డిమాండ్**



**కెరటం న్యూస్ ప్రతినిధి దుమ్ముగూడెం :** వ్యవసాయ సీజన్ ప్రారంభమై రైతులు ముమ్మరంగా వ్యవసాయ పనులు చేపడుతున్నప్పటికీ కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇస్తామన్న రైతు భరోసా మాత్రం భరోసా ఇవ్వలేకపోయిందని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని రైతుల ఖాతాలో రైతు భరోసా నిధులు వెంటనే విడుదల చేయాలని దుమ్ముగూడెం మండల బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు అన్నే సత్యనారాయణమూర్తి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని లక్ష్మీనగరం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో 9 సంవత్సరాలు రైతులకు ఏ కష్టం లేకుండా కెసిఆర్ ప్రభుత్వం చూసుకుందని కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డగోలు హామీలతో అధికారంలోకి వచ్చి వ్యవసాయ సీజన్ రెండు నెలలు కావస్తున్న రైతుబంధు భరోసా నిధులు విడుదల చేయలేదని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అరకోర%స్త్రుఎ%అమలు చేస్తూ ప్రజలను మభ్యపెడుతున్నారని విమర్శించారు. రైతు భరోసా నిధులు విడుదల చేయకపోతే రైతుల పక్షాన బిఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి రాముడు ,అధికార ప్రతినిధి ఎండి జానీ పాషా, ఉపాధ్యక్షులు కామేశ్వరరావు, సీనియర్ నాయకులు కొత్తూరు సీతారామారావు, నోముల రామిరెడ్డి ,సోషల్ మీడియా అధ్యక్షుడు దామెర్ల శ్రీనివాస్, యూత్ అధ్యక్షులు వెంకటేష్ ,సూర్య చంద్రరావు ,అశోక్, తదితరులు పాల్గొన్నారు.